క్లుప్తంగా

తన్నీరును కలిసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్లు



జగ్గయ్యపేట అర్బన్: రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. జగ్గయ్యపేట రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం తన్నీరు నాగేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ అసోసియేషన్‌కు పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారు కోరగా, తప్పకుండా పూర్తిసహకారం అందిస్తామని తన్నీరు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తంగెళ్ల శ్రీనివాసరాజు, అంకమరాజు, శివ, గొట్టిపాళ్ల సురేష్, పాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం



నందిగామ రూరల్: సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ పెసరమల్లి రమాదేవి పేర్కొన్నారు. నందిగామలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఆకుల హనుమంతరావు, అన్నం పిచ్చయ్య, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కొమ్మినేని శోభారాణి, రామిరెడ్డి సీతయ్య, అప్పికట్ల సురేష్, సర్పంచులు పాల్గొన్నారు.

అలరించిన పద్యనాటకం



నందిగామరూరల్: దసరా పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ అభిమన్యు, బీజేపీ నాయకుడు బండారు కేదార్‌నాథ్‌శర్మ పేర్కొన్నారు. మండలంలోని అంబారుపేటలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొడ్డురాయి సెంటరులో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన మాధవశర్మ చారిత్రాత్మక పద్యనాటకం గ్రామస్తులను అలరించింది. ఈసందర్భంగా ఎస్ఐ అభిమన్యు, బీజేపీ నాయకుడు బండారు కేదార్‌నాథ్‌శర్మ మాట్లాడుతూ గ్రామంలో దసరా సందర్భంగా బతుకమ్మ వేడుకలు 100ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కూచిపూడి నృత్యం, పద్యనాటకాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ గరికపాటి భాస్కరంను వారు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

వీరులపాడు: ఓ కుటుంబంపై ఇద్దరు వ్యక్తులు దాడిచేసిన ఘటన మండలంలోని గూడెంమాధవరంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు మండలంలోని గూడెంమాధవరంలో అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న అన్నాబత్తిన నాగమణి కుమారుడు జగదీప్‌పై అదేగ్రామానికి చెందిన గద్దె ఓంకార్ శుక్రవారం రాత్రి దాడి చేశారు. ఈ ఘటనపై ప్రశ్నించేందుకు వెళ్లిన నాగమణి, ఆమె భర్త కోటేశ్వరరావుపై దాడి చేసి గాయపరిచారు. దీంతో బాధితులు వీరులపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గద్దె ఓంకార్, శ్రీనివాసరావు నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. దాడి ఘటనను అంగనవాడీ, సీఐటీయూ నాయకులు మేరి, పుల్లమ్మ, లాల్ అహ్మద్‌గౌస్ ఖండించారు. నిందితులపై చర్యలకు డిమాండ్ చేశారు.



కంచికచర్ల: బాలా త్రిపురసుందరీదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



పెనుగంచిప్రోలు డౌన్‌సెంటర్‌లో..



వత్సవాయిలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేకాలంకరణలో అమ్మవారు



పేట గాయత్రీదేవి ఆలయంలో శ్రీలలితాత్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు



పెద్దాపురంలో లలితా త్రిపురసుందరీదేవి అలంకారంలో అమ్మవారు

వైభవంగా దేవి శరన్నవరాత్రులు



నందిగామలో సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు



నాగేంద్రస్వామి ఆలయంలో బతుకమ్మలతో పూజలు చేస్తున్న భక్తులు



ముక్త్యాలలో లలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో దుర్గాదేవి



లలితాత్రిపుర సుందరీదేవి అలంకారంలో దాములూరులోని శ్రీరాజరాజేశ్వరీదేవి

కంచికచర్ల: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు బాలా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, ఫైర్‌స్టేషన్ రోడ్డు, వసంత కాలనీ కమ్యూనిటీ హాల్, శివసాయిక్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను భక్తులు బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరించారు. మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారిని స్కందాదేవిగా అలంకారం చేసి పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు మహిళలు సామూహిక కుంకుమపూజలు చేశారు.

నందిగామ మండలంలో...

నందిగామరూరల్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అంబారుపేట సత్యమ్మ అమ్మవారిని ఆలయ అర్చకులు లలితాత్రిపుర సందరీదేవిగా అలంకరించి చండీ సహిత రుద్రహోమం, ఖడ్గ మాలార్చనతోపాటు మూలమంత్ర హోమాది క్రతువులను వేదోక్తంగా జరిపించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈవో సీతారావమ్మ, ఆలయ చైర్మన్ మంచాల మాధవరావు, కమిటీ సభ్యులు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించారు. లింగాలపాడు లక్ష్మీ పేరంటాళ్లు, గోళ్లమూడి శంభులింగేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారు, పల్లగిరి గట్టుపై త్రిశక్తిపీఠంలో కనకదుర్గ, కనక మహాలక్ష్మి, జ్ఞానసరస్వతి, దాములూరు కూడలిలోని రాజరాజేశ్వరీదేవి, చందాపురంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత, మునగచర్లలోని దుర్గమ్మ అమ్మవారు శ్రీబాలాత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

నందిగామ పట్టణంలో ..

నందిగామటౌన్: పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుకశ్యామలాంబ అమ్మవారు, వాసవీ కన్యకా పరమేశ్వరీ, మరిడీ మహాలక్ష్మి అమ్మవారిని శనివారం ఆలయ అర్చకులు లలితాత్రిపుర సుందరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చనతో పాటు శ్రీచక్ర నవవర్ణనార్చన మూలమంత్ర హోమాది క్రతువులను శాస్త్రోక్తంగా జరిపించారు. రామలింగేశ్వర నగర్‌లోని సాయిఅయ్యప్ప ఆలయంలోని మాలికాపురత్తమ్మ అమ్మవారిని లలితా త్రిపుర సుందరీదేవిగా అలంకరణ చేశారు. తొలుత చండీ, మహాలక్ష్మి, లలితా సహస్రనామ నవగ్రహ పాశుపతహోమంతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. కనకదుర్గనగర్‌లోని దుర్గామాత, నెహ్రూనగర్ ఆలయంలోని పద్మావతి అమ్మవారు, రెవెన్యూ కాలనీలోని అంకమ్మ, భద్రకాళి అమ్మవార్లు బాలాత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు.

వత్సవాయి మండలంలో...

వత్సవాయి: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీలలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వత్సవాయి, దబ్బాకుపల్లి, పోలంపల్లి, లింగాల, చిట్టేల, కంభంపాడు, మక్కపేట, భీమవరం, మంగొల్లు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు చెరుకుగడలతో పూజలు చేశారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేటఅర్బన్: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని పలు ఆలయాలలో శనివారం శ్రీలలిత త్రిపురసుందరీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. నకాశిబజారులోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీచండీ మూలమంత్రసహిత రుద్రహోమం నిర్వహించారు. అద్దాలబజారులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో గోవిందనామాలు పారాయణం చేశారు. దుర్గాపురంలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మీదేవిగా, అద్దాలబజారులోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీగాయత్రీదేవిగా, చెరువుబజారులోని శ్రీరేణుకా పరమేశ్వరి ఆలయంలో శ్రీమహాచండీదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. పెద్ద శివాలయం, అయ్యప్ప నగర్‌లోని గాయత్రీదేవి ఆలయం, తోటబజారులోని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో, మార్కండేయబజారులో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి, ముక్త్యాల, కెఅగ్రహారం, చిల్లకల్లు, బలుసుపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల్లో అమ్మవారు శనివారం లలితాత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు

పెనుగంచిప్రోలు మండలంలో...

పెనుగంచిప్రోలు: స్థానిక తూర్పుబజారులో శ్రీదుర్గామల్లేశ్వరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని శనివారం భక్తులు శ్రీలలిత త్రిపుర సుందరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి విగ్రహం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. డౌన్‌సెంటర్‌లోని ఎస్సీకాలనీ, పాత సినిమా హాల్ సెంటర్, అనిగండ్లపాడు సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన పందిరిలో అమ్మవారి శ్రీలలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయం, నవాబుపేట, ముండ్లపాడులో నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ఆలయాలు, ప్రత్యేక మండపాలలో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలకు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. పెద్దాపురం, నరసింహారావుపాలెం గ్రామాల్లో అమ్మవారిని బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరించి పూజలు, సామూహిక కుంకుమార్చనలు చేశారు. రాత్రి ఆయా మండపాల వద్ద మహిళలు బతుకమ్మ ఆడారు. సర్పంచ్ నిప్పులపల్లి శాంతి, మాజీ సర్పంచ్ ఆవుల మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు



నందిగామలో బతుకమ్మలాడుతున్న మహిళలు, యువతులు



వాసవీమాత ఆలయంలో బతుకమ్మకు పూజలు చేస్తున్న మహిళలు



పేట శ్రీచెన్నకేశవస్వామి వారి ఆలయంలో..



మంగొల్లులో బతుకమ్మలకు పూజలు చేస్తున్న మహిళలు

తీరు మారని అధికారులపై చర్యలు

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



మాట్లాడుతున్న చైర్మన్ రాఘవేంద్ర, హాజరైన కౌన్సిలర్లు

జగ్గయ్యపేట అర్బన్: అధికారులు సరిగా పని చేయకపోవడంతో మున్సిపల్ పాలకవర్గానికి చెడ్డపేరు వస్తోందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. అధికారులు తమ తీరు మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ మున్సిపల్ రెవెన్యూ విభాగం అధికారుల కారణంగా కౌన్సిల్‌కు చెడ్డపేరు వస్తోందని తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. టైటిల్ మార్పిడి అర్జీలను 48గంటల్లో పరిష్కరించాలని, లేనిపక్షంలో సదరు ఆర్వో, ఆర్ఐలకు నోటీసులు జారీచేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు గీతారాణి, గింజుపల్లి వెంకట్రావ్, కొలగాని రాము, కర్లశాంతకుమారి, సైదేశ్వరరావు మాట్లాడుతూ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలను ఎందుకు అమలుచేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. పైపులైన్ లీకేజీలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వేపలవాగు ఆనుకుని ఆక్రమణలు, టిడ్కో గృహాల లబ్ధిదారులపై రుణాల చెల్లింపు ఒత్తిడి తదితర సమస్యలను ప్రస్తావించారు. ఆయా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతుండటంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారన్నారు.

రిపేరు చేయకుండా డమ్మీ వేశారు...

తనవార్డులో మంచినీటి పైపులైన్ రిపేరు చేయాలని కోరగా ఇటీవల ఇంజినీరింగ్ సిబ్బంది వచ్చి రిపేరు చేయకుండా డమ్మీ చేశారంటూ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ హఫీజున్నీసా మండిపడ్డారు. వార్డులో కుక్కల సమస్య తీవ్రంగా ఉందని, బ్లీచింగ్ కూడా చల్లడం లేదని సమస్యను కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. ఈ అంశంపై చైర్మన్ బదులిస్తూ పైపులైన్ సమస్యను పరిష్కరించాలని డీఈఈని ఆదేశించారు. పందుల రోశయ్య మాట్లాడుతూ వార్డులో ఓసర్వే నెంబర్ చూపించి మరొక స్థలంలో ఇళ్లు నిర్మిస్తున్నారని, దొంగ సర్వే నంబర్లపై రిజిస్ట్రేషన్ చేయించి రుణాలు తీసుకుంటున్నప్పటికీ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడంలేదన్నారు.

కూటమి కౌన్సిలర్ల వాదులాట..

ఉచిత బస్ ప్రయాణం అంశం టీడీపీ, జనసేన కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాదోపవాదనలకు దారితీసింది. ఉచిత బస్ పథకం కింద బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో విజయవాడకు వెళ్లాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని కౌన్సిలర్ సుందరమ్మ(జనసేన) తెలుపగా, గీతారాణి(టీడీపీ) అభ్యంతరం వ్యక్తంచేశారు. వీరిద్దరి మధ్య వాదోపవాదనలు పెరగడంతో పరిస్థితి అదుపుతప్పేలా ఉందని గమనించిన చైర్మన్ రాఘవేంద్ర సమావేశాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం.

రోడ్డును కప్పేసిన చెట్లు



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

లింగగూడెం(పెనుగంచిప్రోలు): మండలంలోని లింగగూడెం నుంచి జాతీయ రహదారిపై ఉన్న జగ్గయ్యపేట మండలం గౌరవరం వరకు రోడ్డు మొత్తాన్ని ఇరువైపులా చెట్లు కమ్మేశాయి. ఈ రోడ్డుపై రెండు వైపులా పెరిగిన కంపచెట్ల కారణంగా కనీసం బైక్‌పై వెళ్లాలన్నా వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. చెట్లు పెరిగి రోడ్డు కనిపించకపోవటంతోపాటు చుట్టూ సుబాబుల్ తోటలు ఉండటంతో రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే ఎక్కడ ప్రమాదాల బారిన పడాల్సివస్తుందోనని వాహనచోదకులు భయాందోళనలకు గురవుతున్నారు. సుమారు 7 కిలోమీటర్లు మేర ఉండే ఈరోడ్డు గుండా లింగగూడెం గ్రామస్తులు 65వ నంబర్ జాతీయ రహదారిపై గౌరవరం వరకు వెళ్లి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు సాగిస్తుంటారు. వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో ఏపుగా పెరిగిన ఈ కంపచెట్లు కళ్లకు తగులుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. అదేవిధంగా రోడ్డు పలుచోట్ల కుంగిపోవడంతోపాటు పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. ఈ రోడ్డుపై ప్రయాణమంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని వాహనచోదకులు, ప్రజలు వాపోతున్నారు. ఇకపైనా అధికారులు స్పందించి రోడ్డును కమ్మేసిన చోట్లను తొలగించడంతోపాటు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.

నందిగామ డివిజన్

79950 92114 (నందిగామ)

99122 20547 (జగ్గయ్యపేట)

Office mail : sakshiads@gmail.com

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.

E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు) [illegible] తేది:15-10-2025న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 15-10-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత కొ-ఆబ్లిగెంట్ మరియు హామీదారు: 1. మెస్సర్స్ దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గొట్టిముక్కల రామకృష్ణ, 513/1, మాగల్లు గ్రామం, నందిగామ మండలం, కృష్ణాజిల్లా. పార్ట్‌నర్స్ మరియు హామీదారులు : 2. గొట్టిముక్కల రామకృష్ణ, ... ప్లాట్ నెం.634, వసంత నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. 3. శ్రీమతి గొట్టిముక్కల లలిత, ... ప్లాట్ నెం.634, వసంతనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. 4. శ్రీ కె. వెంకట లీలాకృష్ణ, ... – 534166. 5. బండారు సాంబశివరావు, ... డి.నెం. 11-1-329/1(9), ... పల్నాడు జిల్లా - 522426. 6. పోలంపల్లి రవికుమార్, ... ఫ్లాట్ నెం.101, ... హైదరాబాద్ - 500019. 7. శ్రీ ఎ. రామ్ మోహన్ రావు, ... ఫ్లాట్ నెం.102, ... హైదరాబాద్ - 500018. 8. శ్రీమతి అక్కిరా జ్యోతి, ... డి.నెం.3-94/1, ... వరంగల్ జిల్లా, తెలంగాణ - 504001. 9. శ్రీ గొట్టిముక్కల కిశోర్ బాబు, ... ఫ్లాట్ నెం.502, ... హైదరాబాద్ - 500072. 10. శ్రీ కొమ్మినేని రవి, ... 7-19-160/20ఎ, ... గుంటూరు, ఆంధ్రప్రదేశ్(హామీదారులు).

బకాయి మొత్తం: తేది.30.06.2025 నాటికి రూ.23,77,89,901/- + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: ఆస్తి -5: కృష్ణాజిల్లా, నందిగామ మండలం, మాగల్లు గ్రామ పంచాయితీ పరిధిలో, మాగల్లు గ్రామం, ఆర్.ఎస్.నెం.513/1 వద్ద ఎ.5.72 సెంట్లు విస్తీర్ణంలో ఫ్యాక్టరీ భవనం మరియు అన్ని ఇతర సూపర్ స్ట్రక్చర్స్‌తో గల భూమి ... ఆస్తి హద్దులు (డాక్యుమెంట్ నెం.1001/2011): ... ఆస్తి హద్దులు (డాక్యుమెంట్ నెం.2515/2011): ... ఆస్తి హద్దులు (డాక్యుమెంట్ నెం.3738/2013): ... ఉత్తరం : రోడ్డు.

(గమనిక : పైన తెలిపిన ఆస్తి ... LR.IN RC L1/9574/2016 Dated 28.07.2016 నందు కలదు).

రిజర్వు ధర: రూ.3,02,43,000/-, ధరావత్తు: రూ.30,24,300/-, బిడ్ పెంపుదల : రూ.5,00,000/-

ఆస్తి -6: కృష్ణాజిల్లా, నందిగామ మండలం, మాగల్లు గ్రామ పంచాయితీ పరిధిలో, మాగల్లు గ్రామం, ఆర్.ఎస్.నెం.513/1 వద్ద ... మెస్సర్స్ దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ జి. రామకృష్ణ వారికి చెందినది.

రిజర్వు ధర: రూ.1,74,25,000/-, ధరావత్తు: రూ.17,42,500/-, బిడ్ పెంపుదల : రూ.2,00,000/- (జిఎస్‌టీ ఛార్జీలు వర్తిస్తాయి)

2 ఋణగ్రహీత కొ-ఆబ్లిగెంట్ మరియు హామీదారు: శ్రీమతి పూల లక్ష్మి కుమారి, ... ఇ.నెం.7-15, ... వీరులపాడు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా - 521181. శ్రీ పూల వెంకటేశ్వరరావు, ... ఇ.నెం.7-15, ... వీరులపాడు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా - 521181.

బకాయి మొత్తం: తేది.30.06.2025 నాటికి రూ.31,77,427.08/- + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్ - 521181, ఎన్‌టిఆర్ జిల్లా, వీరులపాడు మండలం, ... డి.నెం.7-15, ఆర్.ఎస్.నెం.840/5 లోని 194 చ॥గ॥ల విస్తీర్ణంలో ... (కంచికచర్ల ఎస్ఆర్‌ఓ, డాక్యుమెంట్ నెం.1014/2017, తేది. 17.03.2017 ప్రకారం).

రిజర్వు ధర: రూ.15,91,000/-, ధరావత్తు: రూ.1,59,100/-, బిడ్ పెంపుదల : రూ.15,910/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు. ... Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ...

తేది : 26-09-2025

ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ